మెయిన్
# టీ-మీడియా
సామాజికం.. ప్రజల పక్షం...
సంపుటి : 8
సంచిక : 195
పేజీలు : 3
శుక్రవారం 13.02.2026
GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in
ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ

## హక్కులకై కదం తొక్కిన కార్మికులు



**టీ మీడియా, ఫిబ్రవరి 12,యంత్రాంగం:** 44 కార్మిక చట్టాల స్థానే తెచ్చిన నాలుగు లేబర్ కోడ్లు రద్దు చేసి కార్మిక హక్కులు కాపాడాలని, రైతాంగ సమస్యలు పరిష్కరించాలని, మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కొనసాగించాలని కోరుతూ జరుగుతున్న దేశవ్యాప్త సమ్మె ఆంధ్రప్రదేశ్ లో ప్రారంభమైంది. ఈ సందర్భంగా అన్ని జిల్లాలో రైతు, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో భారీ ర్యాలీలు, ప్రదర్శనలు చేపట్టారు.పశ్చిమ గోదావరి జిల్లా : కొత్త లేబర్ కోడ్స్ కార్మికులకు ఉరితాళ్ళుగా మారాయి... అంటూ యలమంచిలి మండల కేంద్రంలో ఉరితాళ్లుతో నిరసన వ్యక్తం చేస్తున్న కార్మికులు.ఆళ్లగడ్డ : కేంద్రం ప్రవేశపెట్టిన లేబర్ కోడ్ లను రద్దు చేయాలని, కేంద్ర కార్మిక వ్యతిరేక విధానాలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ ఆళ్లగడ్డలో గురువారం చేపట్టిన సార్వత్రిక సమ్మె విజయవంతం అయింది. సిపిఎం, సిపిఐ పార్టీలు మరియు సిఐటియు, ఏఐటీయూసీ కార్మిక సంఘాలు, రైతు సంఘాలు, వ్యవసాయ కార్మిక సంఘాలు, ఏఐవైఎఫ్ యువజన సంఘం, ఎస్ఎఫ్ఐ, యుటిఎఫ్, సర్వ శిక్ష అభియాన్, కస్తూరిబా టీచర్ల విభాగం, మున్సిపల్, గ్రామ పంచాయతీ వర్కర్ల ఆధ్వర్యంలో ఆళ్లగడ్డలోని ఎమ్మార్వో కార్యాలయం నుండి నాలుగు రోడ్ల కూడలి వరకు సుమారు 300 మంది కార్మికులు కేంద్ర ప్రభుత్వం అనుసరించే ప్రజా వ్యతిరేక విధానాలు నివసిస్తూ నిరసన ప్రదర్శన నిర్వహించారు.

## నేడు మున్సిపల్ ఎన్నికల

# ఓట్ల లెక్కింపు



- **అధికారులకు ఈసీ దిశానిర్దేశం**

**టీ మీడియా, ఫిబ్రవరి 12, హైదరాబాద్ బ్యూరో:** మున్సిపాల్టీలు, కార్పొరేషన్లలో ఓట్ల లెక్కింపునకు ఎన్నికల సంఘం విస్తృత ఏర్పాట్లు చేసింది. బ్యాలెట్ బాక్సుల్లో నిక్షిప్తమైన ఓటర్ల తీర్పు శుక్రవారం వెల్లడి కానుంది. ఉదయం 8 గంటల 123 కేంద్రాల్లో లెక్కింపు జరగనుంది. రాష్ట్రవ్యాప్తంగా 116 మున్సిపాల్టీల్లో 28 లక్షల 4వేల 274 ఓట్లు 7 కార్పొరేషన్లలో లక్ష 5 వేల 132 ఓట్లు లెక్కించాల్సి ఉంది. స్ట్రాంగ్ రూముల్లో 16 వేల 31 బ్యాలెట్ బాక్సుల్లో ఓట్లను భద్రపరిచారు.

**నోటా, చెల్లని ఓట్ల వివరాలు నమోదు**

ఓట్ల లెక్కింపు ప్రక్రియ, ఫలితాల వెల్లడికి సంబంధించిన మార్గదర్శకాలపై అధికారులకి రాష్ట్ర ఎన్నికల సంఘం స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. ఉదయం 8 గంటలకు పోస్టల్ బ్యాలెట్ లెక్కింపుతో ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రారంభంకానుంది. ఆ తర్వాత బ్యాలెట్ బాక్సుల్లోని ఓట్లు లెక్కిస్తారు. పోలింగ్ కేంద్రం వారీగా 25 బ్యాలెట్ పత్రాలని ఒక బండిల్‌గా చేసి లెక్కింపు చేపట్టనున్నారు. ఒక్కో రౌండ్‌కు 40 కట్టలు అంటే వెయ్యి ఓట్లను కౌంటింగ్ టేబుల్‌కు పంపిస్తారు. ఓట్లను ఏజెంట్లకు చూపించి అభ్యర్థుల వారీగా ట్రేలో వేస్తారు. అభ్యర్థులకు వచ్చిన ఓట్లను 100 చొప్పున బండిల్ చేస్తారు. రౌండ్లు, టేబుళ్ల వారీగా అభ్యర్థులు నోటా, చెల్లని ఓట్ల వివరాలు నమోదు చేసి చివరకి ఫలితాలు ప్రకటించనున్నారు.

**వారికి మాత్రమే అనుమతి**

ఓట్ల లెక్కింపు కోసం సూపర్‌వైజర్లు, అసిస్టెంట్లని రాష్ట్ర ఎన్నికల సంఘం శిక్షణ ఇచ్చింది. కౌంటింగ్ కేంద్రాల పరిసరాల్లో 163 సెక్షన్ అమల్లో ఉంటుంది. కౌంటింగ్ సూపర్‌వైజర్లు, అసిస్టెంట్లు, అభ్యర్థులు, వారి ఏజెంట్లకు మాత్రమే ఓట్ల లెక్కింపు కేంద్రాల్లోకి అనుమతి ఉంటుందని ఎస్?ఈసీ స్పష్టంచేసింది. మొబైల్ ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ వస్తులకు కౌంటింగ్ కేంద్రాల్లోకి అనుమతి లేదని తెలిపింది. ఓట్ల లెక్కింపు ప్రక్రియను వెబ్‌కాస్టింగ్ ద్వారా ఎస్?ఈసీ, డీజీపీ, కలెక్టర్ల కార్యాలయాల్లో ఉన్నతాధికారులు పరిశీలించనున్నారు.నిన్న జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో పట్టణాలు, నగరాలన్నీ కలిపి 73.01 శాతం పోలింగ్ నమోదైంది. మున్సిపాలిటీల్లో 75.88, కార్పొరేషన్లలో 66.05 శాతం మంది ఓట్లు వేశారు. మున్సిపాలిటీల్లో అత్యధికంగా చౌటుప్పల్‌లో 91.91 శాతం, అతి తక్కువగా నందికొండలో 59.68 శాతం పోలింగ్ నమోదైంది. చౌటుప్పల్‌తో పాటు చండూరు, జిన్నారం, పోచంపల్లి మున్సిపాలిటీల్లో 90 శాతానికిపైగా ఓటర్లు ఓటు వేశారు.

**మహిళల ఓటింగ్ ఎక్కువ**

46 మున్సిపాలిటీల్లో 80 శాతం, 51 మున్సిపాలిటీల్లో 70 శాతం, 15 మున్సిపాలిటీల్లో 60 శాతం దాటింది. రెండు కార్పొరేషన్లలో పోలింగ్ 70 శాతానికి పైగా, నాలుగింటిలో 60 శాతానికి పైగా నమోదైంది. కార్పొరేషన్లలో నల్గొండలో 77.36 శాతం, కొత్తగూడంలో 74.52, రామగుండంలో 69.32, మహబూబ్‌నగర్‌లో 67.73, మంచిర్యాలలో 64.90, కరీంనగర్‌లో 62.98, నిజామాబాద్‌లో 59.12 శాతం పోలింగ్ జరిగింది. పట్టణాలు, నగరాల్లో పురుషుల కంటే మహిళలు ఎక్కువగా ఓటింగ్?లో పాల్గొన్నారు. మున్సిపాలిటీలు, కార్పొరేషన్లన్నింటిలో కలిపి పురుషులు 72.63 శాతం ఓట్లేయగా, మహిళలు 73.39 శాతం మంది ఓటు వేశారు.

**ఎస్ఈసీ రాణికుముదిని దిశానిర్దేశం**

రాష్ట్రవ్యాప్తంగా 116 మున్సిపాలిటీల్లోని 2 వేల 582 వార్డుల్లో 13 లక్షల 61 వేల 285 మంది పురుషులు, 14 లక్షల 42 వేల 751 మంది మహిళలు, 238 మంది ట్రాన్స్‌జెండర్లు ఓట్లు వేశారు. ఏడు కార్పొరేషన్లలో 4 లక్షల 90 వేల 544 మంది పురుషులు, 5 లక్షల 14 వేల 475 మంది మహిళలు, 113 మంది ట్రాన్స్‌జెండర్లు ఓట్లు వేశారు. పోలింగ్ సరళిని రాష్ట్ర ఎన్నికల సంఘం కార్యాలయంలో ఎస్ఈసీ రాణికుముదిని, సీడీఎంఏ కార్యాలయంలో పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి టీకే శ్రీదేవి నిరంతరం పర్యవేక్షించి, క్షేత్రస్థాయిలో అవసరమైన విషయాలను ఎప్పటికప్పుడు దిశానిర్దేశం చేశారు.



# భారత్ బంద్
## తెలంగాణలో భారీ ర్యాలీలు

**టి మీడియా, ఫిబ్రవరి 12 , హైదరాబాద్ బ్యూరో :** కేంద్ర ప్రభుత్వ కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ దేశవ్యాప్తంగా కార్మిక లోకం కదంతొక్కింది. 10 కేంద్ర కార్మిక సంఘాలు, సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో గురువారంజరిగిన సార్వత్రిక సమ్మెలో పెద్ద ఎత్తున కార్మికులు పాల్గొన్నారు. నాలుగు లేబర్ కోడ్‌ల రద్దు, ప్రైవేటీకరణ , రక్షణ, విద్యుత్ సవరణ చట్టం ఉపసంహరణ కోసం నిరసనలు, ర్యాలీలు నిర్వహించారు. కార్మిక సంఘాలు చేపట్టిన భారత్ బంద్ కు కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు తెలిపింది.కార్మికులు ఎన్నో పోరాటాలు ఉద్యమాల ద్వారా సాధించుకున్న హక్కులను , చట్టాలను కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుందని కార్మికులు ఆందోళన బాట పట్టారు. మోదీ డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. కేంద్ర ప్రభుత్వానికి, అంబానీ, అదానీలకు వ్యతిరేకంగా ప్లాకార్డులు ప్రదర్శించారు. వెంటనే నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.తెలంగాణలో జరిగిన ర్యాలీలు, నిరసనల్లో కాంగ్రెస్ నేతలు , కార్యకర్తలు పాల్గొని మద్దతు తెలిపారు. సమ్మెలో భాగంగా హైదరాబాద్లోని బాగ్ లింగంపల్లి ఆర్టీసీ కళాభవన్ నుంచి ఇందిరా పార్క్ ధర్నా చౌక్ వరకు కార్మికులు భారీ ర్యాలీ నిర్వహించారు. పెద్ద ఎత్తున పాల్గొన్న అన్ని కార్మిక సంఘాల నేతలు అసంఘటిత కార్మికులు ఆటో యూనియన్లు పాల్గొన్నాయి. మోదీ డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.కార్మికులు ఎన్నో పోరాటాలు ఉద్యమాల ద్వారా సాధించుకున్న హక్కులను, చట్టాలను కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేస్తూ నాలుగు లేబర్ కోడ్ లను తీసుకొచ్చిందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ అన్నారు. కేంద్ర ప్రభుత్వ కార్మిక , రైతు , ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా చేపట్టిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు మద్దతుగా... వామపక్ష పార్టీ నేతలు నారాయణగూడ ఫ్లై ఓవర్ కింద నిరసన ప్రదర్శన నిర్వహించారు.సీపీఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకట్ రెడ్డి, జాన్ వెస్లీ మాట్లాడుతూ...కేంద్ర బీజేపీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ , కార్పొరేట్ శక్తులకు కొమ్ము కాస్తుందని విమర్శించారు. కార్మికులు సమ్మె చేసే హక్కులను కాలరాస్తూ , అమెరికా సామ్రాజ్య విధానాన్ని మోదీ ప్రభుత్వం అనుసరిస్తుందని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం తన కార్మిక వ్యతిరేక వైఖరి మార్చుకోవాలని సూచించారు. లేనిపక్షంలో ప్రజా ఉద్యమంలో వామపక్ష పార్టీలు భాగస్వామ్యం అయ్యి కేంద్ర ప్రభుత్వ మెడలు వంచుతామని హెచ్చరించారు.దేశవ్యాప్తంగా సమ్మెలో భాగంగా సంగారెడ్డి జిల్లాలో పలు పారిశ్రామిక వాడల్లో సంపూర్ణంగా బంద్ పాటించారు కార్మికులు. లేబర్ కోడ్స్ వెంటనే రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.మరోవైపు హనుమకొండలో కూడా పెద్ద ఎత్తున కార్మికులు ఆందోళనల్లో పాల్గొన్నారు. ఆర్ట్స్ కాలేజీ నుంచి కలెక్టరేట్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. కాంగ్రెస్ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, మేయర్ గుండు సుధారనాణి , సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగుల రమేష్, కార్మిక సంఘాల నేతలు కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం, బీజేపీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.జయశంకర్ భూపాల పల్లి జిల్లాలో సింగరేణి కార్మికులు ఒక రోజు సమ్మెలో పాల్గొన్నారు. లేబర్ కోడ్ చట్టాలను వ్యతిరేకిస్తూ నిరసనలు చేపట్టారు. అత్యవసర సిబ్బంది మినహా 4 అండర్ గ్రౌండ్ రెండు ఓపెన్ కాస్ట్ లలోని మిగతా కార్మికులు సమ్మెలో పాల్గొన్నారు. దీంతో సింగరేణి కి కోట్లలో నష్టం వచ్చే అవకాశం ఉందని అధికారులు తెలిపారు.

# పేద విద్యార్థులకు ఉచిత విద్య

## - ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల్లో 25 శాతం సీట్లు

**టి మీడియా, ఫిబ్రవరి 12 ,అమరావతి బ్యూరో :** పిల్లల్ని కార్పొరేట్?, ప్రైవేట్? బడుల్లో చదివించడం తల్లిదండ్రులకు తలకు మించిన భారమవుతోంది. పేద, మధ్యతరగతి కుటుంబాలు ఫీజులు కట్టలేక సతమతమవుతున్నాయి. అలాంటివారికోసం కూటమి ప్రభుత్వం గుడ్?న్యూస్? చెప్పింది. నిరుపేద విద్యార్థులకు పైసా ఖర్చు లేకుండా ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల్లో ఉచితంగా చదువుకునే అవకాశం కల్పిస్తోంది. విద్యా హక్కు చట్టం-2009 ప్రకారం ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఒకటో తరగతిలో 25 శాతం సీట్లు పేద విద్యార్థులకు కేటాయిస్తున్నారు. దీనికి సంబంధించి 2026-27 విద్యా సంవత్సరం ప్రవేశాల నోటిఫికేషన్ విడుదలైంది. దరఖాస్తు చేసుకున్న విద్యార్థులను లాటరీ పద్ధతిలో ఎంపిక చేస్తారు.




**ఎవరెవరికి ఎన్ని సీట్లు కేటాయించారంటే**

అనాథలు, హెచ్ఐవీ బాధిత చిన్నారులు - 5 శాతం,ఎస్సీలకు - 10 శాతం,ఎస్టీలకు - 4 శాతం.బీసీ, మైనార్టీ, ఇతరులు - 6 శాతం.ఐబీ, సీబీఎస్ఈ, ఐసీఎస్ఈ పాఠశాలల్లో ప్రవేశాలకు 2020 ఏప్రిల్ 2 నుంచి 2021 మార్చి 31వ తేదీలోపు జన్మించిన వారు అర్హులు. వీరు దరఖాస్తు చేసుకోవచ్చు. 2020 జూన్ 2 నుంచి 2021 మే 31వ తేదీ మధ్య జన్మించిన వారు స్టేట్ సిలబస్ పాఠశాలల్లో ప్రవేశాలకు అర్హులు. దరఖాస్తు చేసుకునే వారు చిరునామా ధ్రువీకరణ కోసం ఆధార్, రేషన్ కార్డు, ఓటరు ఐడీ, డ్రైవింగ్ లైసెన్సు, ఉపాధి హామీ జాబ్‌కార్డుల్లో ఏదో ఒకటి సమర్పించేందుకు అవకాశం కల్పించారు. వయస్సు ధ్రువీకరణ కోసం బర్త్? సర్టిఫికేట్? తప్పనిసరిగా ఉండాలి. గ్రామ, వార్డు సచివాలయాలు, విద్యా వనరుల కేంద్రాలు, పాఠశాలల నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేయవచ్చు.

**లాటరీ తేదీలు ఇవే**

పోర్టల్‌లో ఈ నెల 16వ తేదీలోపు ప్రైవేట్ పాఠశాలల నమోదు ప్రక్రియను పూర్తి చేయనున్నారు. విద్యార్థుల నమోదు ప్రక్రియ ఈ నెల 20 నుంచి మార్చి 10వ తారీకు వరకు చేపడతారని సంబంధిత అధికారులు తెలుపుతున్నారు. మార్చి 17న అర్హత నిర్ధారణ జరుగుతుంది. మార్చి 25న మొదటి విడత లాటరీ, ఏప్రిల్ 12న రెండో విడత లాటరీ నిర్వహిస్తారు. ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల్లో ఒకటో తరగతిలో ఉచిత ప్రవేశానికి అర్హులు దరఖాస్తు చేసుకోవాలని పల్నాడు డీఈవో రామారావు తెలిపారు.


**పుస్తకాలు, యూనిఫామ్‌లు మీ బాధ్యత**

విద్యార్థులకు కావలసిన పుస్తకాలు, యూనిఫామ్‌లు మాత్రం తల్లిదండ్రులు భరించాలని, ఫీజులు మాత్రం చెల్లించాల్సిన అవసరం లేదని గతంలోనే సంబంధిత అధికారులు తెలిపారు. సరైన అవగాహన లేకపోవడంతో చాలా మంది విద్యార్థుల తల్లిదండ్రులకు అనుకున్నంత స్థాయిలో ముందుకు రాలేకపోతున్నారని అధికారులు తెలుపుతున్నారు.

# రోడ్డు ప్రమాదంలో మరణించిన యువతి

## - కుటుంబానికి రూ.262 కోట్ల భారీ పరిహారం

టి మీడియా, ఫిబ్రవరి 12, కర్నూలు:అమెరికాలో ఓ బాధ్యత గల పోలీసు అధికారి నిర్లక్ష్యం వల్ల రోడ్డు ప్రమాదంలో మరణించిన కర్నూలు యువతి కందుల జాహ్నవి(23) అనే యువతి కుటుంబానికి న్యాయం జరిగింది. నిర్లక్ష్యంగా వ్యవహరించిన సదరు అధికారిని విధులనుంచి తొలగించడంతో పాటు మృతురాలు కుటుంబానికి అక్కడి ప్రభుత్వం రూ.262 కోట్ల భారీ పరిహారాన్ని ఇవ్వనున్నట్లు ప్రకటించింది.



కర్నూలు జిల్లాకు చెందిన జాహ్నవి పై చదువుల కోసం అమెరికా వెళ్లింది.2023 జనవరిలో సియాటెల్ నగరంలో రోడ్డు దాటుతున్న జాహ్నవిని పోలీస్ పెట్రోలింగ్ కారు ఢీకొట్టిన విషయం తెలిసిందే. ఈ ప్రమాదంలో జాహ్నవి అక్కడికక్కడే మృతి చెందింది. ఈ ప్రమాదానికి కారణమైన డేనియల్ అడరర్ అనే పోలీసు అధికారి కనీసం బాధ్యతగా ప్రవర్తించక పోగా ఎగతాలిగా మాట్లాడారు. “ఆమె చనిపోయింది, ఆమె చాలా మాములు మనిషి, 11 వేల డాలర్లు ఇస్తే సరిపోతుంది హహహ ” అంటూ ఎగతాలిగా మాట్లాడాడు. కారుతో ఢీకొట్టి కనీసం పాశ్చాతాపం లేకండా వెకిలిగా ప్రవర్తించిన అధికారిపై సియాటెల్ నగర యంత్రాంగ చర్యలు తీసుకంది.

# అధికారంలో వాటా సూట్ అవ్వదు

## - కాంగ్రెస్ డిమాండ్‌పై సీఎం స్టాలిన్



**టి మీడియా, ఫిబ్రవరి 12 , చెన్నై :** తమిళనాడు రాజకీయాల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలో వాటా డిమాండ్ చేస్తున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి, డీఎంకే అధ్యక్షుడు ఎంకే స్టాలిన్ మొదటిసారి స్పష్టమైన ప్రకటన చేశారు. తమిళనాడులో అధికార భాగస్వామ్యం అనే వాదనకు చోటు లేదని ఆయన తేల్చిచెప్పారు. ఇది కూటమిని బలహీనపరచే ప్రయత్నమని పేర్కొన్నారు.తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ డీఎంకే--కాంగ్రెస్ కూటమిలో సీట్ల పంపకం, అధికార భాగస్వామ్యం అంశాలపై చర్చలు ఊపందుకున్నాయి. కాంగ్రెస్ పార్టీ ఈసారి ఎక్కువ సీట్లు ఇవ్వాలని కోరడంతో పాటు, ఎన్నికల తర్వాత ప్రభుత్వంలో కూడా తమకు వాటా ఇవ్వాలనే ప్రధాన డిమాండ్‌ను ముందుకు తెచ్చింది. అయితే ఇప్పటివరకు డీఎంకే నుంచి అధికారిక స్పందన లేకపోవడంతో కూటమి భవిష్యత్తుపై అనుమానాలు వ్యక్తమయ్యాయి. ఈ నేపథ్యంలో చెన్నైలో ఓ ఆంగ్ల పత్రిక నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న సీఎం స్టాలిన్ ఈ అంశంపై మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ‘షేర్ ఇన్ పవర్’ నినాదంపై మోడరేటర్ అడిగిన ప్రశ్నకు ఆయన స్పష్టంగా స్పందించారు. “అధికారంలో వాటా అనే వాదన తమిళనాడుకు సరిపోదు. ఇది డీఎంకేకి కూడా తెలుసు, కాంగ్రెస్‌కూ తెలుసు. మధ్యలో ఉన్న కొందరు కూటమిని చీల్చేందుకు చేస్తున్న కుట్రే ఈ ప్రచారం” అని స్టాలిన్ పేర్కొన్నారు.తమిళనాడు రాజకీయాల స్వభావాన్ని గుర్తుచేస్తూ, “మా రాష్ట్రం ఎప్పటినుంచో స్వయంప్రతిపత్తి, కేంద్రంలో సమాఖ్య వ్యవస్థ అనే సిద్ధాంతాన్ని ముందుకు తీసుకెళ్తోంది. ఇక్కడ అధికార భాగస్వామ్యం అనే భావనకు స్థానం లేదు. కూటమిలోని మిత్రపక్షాలన్నీ దీన్ని అంగీకరించాయి” అని ఆయన స్పష్టం చేశారు. కూటమిలో అంతర్గత విభేదాలు ఉన్నాయనే ప్రచారాన్ని ఖండిస్తూ, “డీఎంకే కూటమిలో ఎలాంటి సమస్యలు లేవు. అవగాహనతోనే ముందుకు సాగుతున్నాం. కాంగ్రెస్‌తో కలిసి కూటమిగా ఎన్నికలను ఎదుర్కొంటాం” అని సీఎం చెప్పారు.




# అమెరికాలో మోస్ట్ క్రిమినల్స్ జాబితా

## -21 మంది గుజరాతీయులు

**టి మీడియా, ఫిబ్రవరి 12 ,న్యూఢిల్లీ :** అత్యంత చెత్త మనుషులను దేశం నుంచి తరిమికొట్టాలని.. దేశం నుంచి వెలివేయాలని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తీసుకున్న నిర్ణయం తర్వాత.. ఘోరమైన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ట్రంప్ ఆదేశాలతో అమెరికాలో అత్యంత క్రిమినల్స్ డేటా విడుదల చేసింది డీహెచ్ఎస్అమెరికా హోంల్యాండ్ సెక్యూరిటీ వింగ్.. అదే విధంగా అమెరికా ఇమ్మిగ్రేషన్ అండ్ కస్టమ్స్ ఎన్ ఫోర్స్ మెంట్ డిపార్ట్ మెంట్. దేశాల వారీగా అత్యంత ఘోరమైన నేరాలు చేసిన వాళ్ల వివరాలు వెల్లడించింది.ఇండియా నుంచి అమెరికా వెళ్లి.. ఆ దేశం గడ్డపై అత్యంత ఘోరమైన నేరాలు చేసిన వాళ్లు 89 మంది ఉన్నారని డి హెచ్ ఎస్, ఐ సి ఇ విడుదల చేసిన డేటా స్పష్టం చేసింది. 89 మంది భారతీయ క్రిమినల్స్ లో 21 మంది గుజరాతీయులే ఉండటం విశేషం. ఫిబ్రవరి 7వ తేదీన రిలీజ్ అయిన ఈ డేటా.. అమెరికాలో అక్రమ వలసల చీకటి కోణాన్ని వెలుగులోకి తీసుకొచ్చింది.అత్యంత ఘోరమైన నేరాలు చేసిన 89 మంది భారతీయులపై మోపబడిన నేరాలు చిట్టా సైతం విడుదల చేశారు అమెరికా అధికారులు. వీళ్లందరూ డ్రగ్స్ అక్రమ రవాణా, పిల్లలతో లైంగిక నేరాలు, మనీ లాండరింగ్, ఆర్థిక నేరాలు, అక్రమంగా డబ్బులు తరలింపు, దొంగతనాలు, దోపిడీలు, గృహ హింస, దొంగలు కొట్టేసిన వస్తువులను అమ్మటం వంటి తీవ్ర నేరాలకు పాల్పడినట్లు వెల్లడిస్తుంది ఈ డేటా. 89 మంది భారతీయ క్రిమినల్స్ లో 21 మంది గుజరాత్ రాష్ట్రం నుంచి వెళ్లిన వాళ్లే ఉన్నారు. వీళ్లు ఎక్కువగా ఇమ్మిగ్రేషన్ మోసాలు, అక్రమంగా నిధుల తరలింపు, ఫోన్ స్కాంలు, తప్పుడు ప్రకటనలతో మోసం చేయటం, మనీ లాండరింగ్, లైంగిక వేధింపులు, సైబర్ నేరాలు వంటివి ఉన్నాయని × ప్రకటించింది. ఇవన్నీ వ్యక్తిగతంగా కాకుండా పెద్ద నెట్ వర్క్ ఏర్పాటు చేసుకుని.. మోసం చేయాలనే ఉద్దేశంతో ఈ నేరాలు, ఘోరాలు చేసినట్లు అమెరికా సెక్యూరిటీ డిపాప్ట్ మెంట్ ప్రకటించటం విశేషం.ఇలాంటి వాళ్లకు కఠిన శిక్షలతోపాటు శిక్ష పూర్తయిన తర్వాత అమెరికా నుంచి వెళ్లగొట్టే ఆలోచన చేస్తుంది అమెరికా. విదేశాల నుంచి అమెరికా వచ్చి ఘోరమైన నేరాలు చేసే వాళ్లను జీవితాంతం శిక్షలు విధించాలనే కఠిన చర్యలకు ఆయా సెక్యూరిటీ డిపార్ట్ మెంట్స్ ఆలోచన చేస్తోంది. 89 మంది భారతీయుల్లో 21 మంది గుజరాత్ రాష్ట్రం నుంచి వెళ్లిన వాళ్లే ఉండటం విశేషం.

# ఈ లడ్డూలు తింటే.. 2 లక్షలు రూ.3 కోట్లు

## - ఢిల్లీ మర్డర్ కేసులో ఊహించని



**టి మీడియా, ఫిబ్రవరి 12 ,న్యూఢిల్లీ:** ఢిల్లీ మర్డర్ కేసులో ఊహించని ట్విస్ట్ఢిల్లీలోని పీరాగఢీ ఫ్లైఓవర్ సమీపంలో కారులో ముగ్గురు వ్యక్తులు అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన కేసు దేశవ్యాప్తంగా దర్యాప్తులో సంచలన విషయాలు బయటకు వచ్చాయి. ఈ మిస్టరీని ఛేదించిన పోలీసులకు విస్తుపోయే వాస్తవాలను తెలుసుకున్నారు. అమాయక ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న ఒక దొంగ బాబా అసలు స్వరూపం బయటపెట్టారు. డబ్బును రెట్టింపు చేస్తానంటూ ఆశ చూపి.. విషంతో ప్రాణాలు తీసే 72 ఏళ్ల కమ్రుద్దీన్ అనే మాంత్రికుడిని పోలీసులు అరెస్ట్ చేశారు.రూ.2 లక్షలు ఇస్తే రూ.3 కోట్లు.. ఆశే శాపమైందిఈ దొంగ బాబా నెట్ వర్క్ ఉత్తరప్రదేశ్, రాజస్థాన్, ఢిల్లీ రాష్ట్రాల్లో విస్తరించింది. తాజాగా ఢిల్లీకి చెందిన బాధితులకు కమ్రుద్దీన్ ఒక నమ్మశక్యం కాని ఆశ చూపాడు. తన వద్ద ఉన్న అతీంద్రియ శక్తులతో రూ.2 లక్షలను ఏకంగా రూ.3 కోట్లుగా మార్చి ధనవర్షం కురిపిస్తానంటూ నమ్మించాడు. మరణించిన బాధితుల్లో ఒకరైన రణధీర్ ఒక సంపన్న ప్రాపర్టీ డీలర్. ఆర్థికంగా నిలకడగా ఉన్నప్పటికీ.. దొంగబాబా మాటలు నమ్మి తన స్నేహితులతో కలిసి కారులో అతడిని కలవడానికి వెళ్లాడని పోలీసుల దర్యాప్తులో వెల్లడైంది.విషపు లడ్డూలతో ఖతం..ఫేక్ బాబా కమ్రుద్దీన్ తన నేరాల కోసం ఒకే పద్ధతిని అనుసరిస్తున్నాడు. పూజల పేరుతో బాధితులను నిర్మానుష్య ప్రాంతాలకు పిలిపించి.. వారికి విషం కలిపిన లడ్డూలను ప్రసాదంగా ఇస్తాడు. పీరాగఢీ కేసులో కూడా కారులో ఉన్న ముగ్గురికి ఇలాగే విషం కలిపిన లడ్డూలు ఇచ్చి చంపేశాడు. కారులో మృతదేహాలను గుర్తించినప్పుడు అక్కడ ఘాటైన విషపు వాసన రావడంతో పోలీసులకు అనుమానం వచ్చి విచారణ స్పీడప్ చేశారు. చివరకు కమ్రుద్దీన్‌ను ఘజియాబాద్‌లోని లోనీ ప్రాంతంలో గుర్తించి అరెస్ట్ చేశారు.గతంలోనూ ఇదే తరహా హత్యలు..కమ్రుద్దీన్ ఒక అలవాటు పడిన నేరస్తుడని పోలీసుల విచారణలో తేలింది. 2014లో రాజస్థాన్ ధోల్‌పూర్‌లో ఒక మహిళను హత్య చేసిన ఆరోపణలు ఇతనిపై ఉన్నాయి. ఆ తర్వాత 2023 యూపీలో ఇద్దరు వ్యక్తులకు గుప్త నిధులు ఇప్పిస్తానని నమ్మించి విషం ఇచ్చి చంపేశాడు. అప్పట్లో వారి వద్ద నుండి రూ.5 లక్షలు కాజేసినట్లు తేలింది. దుప్పట్లలో నుంచి డబ్బులు రప్పించే శక్తి ఉందని.. అనారోగ్యాలను నయం చేస్తానని విజిటింగ్ కార్డులు కూడా ముద్రించి ప్రచారం చేసుకునేవాడు ఈ దొంగ బాబా. మంత్రాలు తంత్రాలు చేతబడులు అంటూ ఈ బాబా చేయని పని లేదు. అలా ప్రజలను ఆకట్టుకోవటం డబ్బు గుంజటం వారికి విషం ఇచ్చి చంపేయటం ఆనవాయితీగా మార్చుకున్నాడు.అత్యాశను ఆసరాగా చేసుకుని..కమ్రుద్దీన్ ప్రజల బలహీనతలను, ముఖ్యంగా తక్కువ సమయంలో ఎక్కువ డబ్బు సంపాదించాలనే ఆశను ఆసరాగా చేసుకుంటాడు. బాధితులు భావోద్వేగంగా లొంగిపోయిన తర్వాత.. వారి వద్ద ఉన్న డబ్బును తీసుకుని సాక్ష్యం లేకుండా చంపేయడం ఇతని రొటీన్ ప్లాన్. ఢిల్లీ పోలీసులు ప్రస్తుతం ఇతడిపై హత్య కేసులు నమోదు చేశారు. ఇంకా ఎన్ని హత్యలు చేశాడనే కోణంలో విచారణ కొనసాగుతోంది.



# దేశ వ్యాప్త సమ్మెలో సింగరేణి కార్మికులు..

## -ప్రభావంతో బోసిపోయిన గనులు

**టి మీడియా, ఫిబ్రవరి 12 ,పెద్దపల్లి:** దేశవ్యాప్త సమ్మెలోభాగంగా సింగరేణి రామగుండం ఏరియాలోని ఆర్జీ-3, అర్జీ-2, ఏపీఏ ప్రాంతాల్లో పర్మనెంట్, కాంట్రాక్ట్ కార్మికులు స్వచ్ఛందంగా సమ్మెలో పాల్గొన్నారు. కార్మికుల ఐక్య సమ్మెతో పనులు నిలిచిపోయాయి. కేంద్ర ప్రభుత్వం 29 చట్టాలను నాలుగు లేబర్ కోడ్ లుగా ఏర్పాటు చేయడాన్ని నిరసిస్తూ కార్మిక వర్గం దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు పిలుపునిచ్చింది. ఈ నేపథ్యంలో బీఎంఎస్ మినహా అన్ని కార్మిక సంఘాలు పాల్గొన్నాయి. భూగర్భ, ఓపెన్ కాస్ట్ గనులలో కార్మికులు స్వచ్ఛందంగా విధులు బహిష్కరించి సమ్మెలో పాల్గొన్నారు.గోదావరిఖని 2వ బొగ్గు గని ఎదుట జేఏసీ ఆధ్వర్యంలో నాయకులు నిరసన చేపట్టారు. నాలుగు లేబర్ కోడ్ ల వల్ల కార్మికుల హక్కులను హరించి వేస్తుందని నాయకులు ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టాలని లేదంటే భవిష్యత్తులో కార్మికులకు మనుగడ ఉండదన్నారు. అలాగే గోదావరి పరివాహక ప్రాంతంలో ఉన్న సింగరేణి బ్లాక్ లను సింగరేణి సంస్థకు కేటాయించాలని డిమాండ్ చేశారు.

# ఆస్తులు పంచుకుని తండ్రిని నిర్లక్ష్యం చేసిన కుమార్తెలు..

## -ఆస్తులు తిరిగి ఇప్పించాలని ఆర్డీవోకు అర్జీ




**టి మీడియా, ఫిబ్రవరి 12 , సికింద్రాబాద్ :** తాను కన్నబిడ్డలు తన ఆస్తులు పంచుకుని, తనను నిర్లక్ష్యం చేస్తున్నారని ఓ 70 ఏళ్ల తండ్రి ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. తన బాగోగులు చూడనందుకు తన ఆస్తులను తనకు తిరిగి ఇప్పించాలని ఆయన ఆర్డీవోకు అర్జీ పెట్టుకున్నారు. తాను పంచి ఇచ్చిన ఆస్తులను తనకు తిరిగి ఇప్పించి, కుమార్తెల వేధింపుల నుంచి తనను రక్షించాలని కోరుతున్నారు.వివరాల్లోకి వెళ్తే.. హైదరాబాద్ నగరంలోని సికింద్రాబాద్ వెస్ట్‌మారేడుపల్లికి చెందిన ఎం రాజలింగం (70) కు ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. వారిలో పెద్ద కుమార్తె భాగ్యలక్ష్మి ఓ ప్రైవేటు సంస్థలో మేనేజర్‌గా, రెండో కుమార్తె ఝాన్సీ మెడికల్ డిపార్టుమెంట్‌లో ప్రభుత్వ ఉద్యోగిగా పనిచేస్తున్నారు. తన భార్య మరణానంతరం ఆ ఇద్దరు బిడ్డలు తన ఆస్తులు పంచుకుని, తనను పట్టించుకోవడం లేదని రాజలింగం ఆరోపిస్తున్నారు.ఇద్దరు కుమార్తెలకు తన 130 గజాల ఇంటి జాగాలో చెరో 65 గజాలు, తన భార్య 15 తులాల బంగారం చెరో ఏడున్నర తులాలు ఇచ్చానని రాజలింగం చెబుతున్నారు. పెద్ద కుమార్తె ఇంటిలో మూడు గదులు ఉన్నా తనను బాత్రూమ్ దగ్గర ఉన్న ఒక గదిలో బందీని చేశారని, మిగతా గదులకు తాళాలు వేసుకుంటారని ఆయన ఆరోపించారు.రెండో కుమార్తె ఝాన్సీ ప్రభుత్వం ఉద్యోగం ఉన్నా, తాను ఇచ్చిన ఆస్తిపై నెలకు రూ.22 వేల అద్దె వస్తున్నా తనకు కేవలం నెలకు రూ.1500 ఇచ్చి చేతులు దులుపుకుంటోందని రాజలింగం చెప్పారు. మూడో కుమార్తె ఉందని చెప్పిన రాజలింగం ఆమె గురించి వివరాలు వెల్లడించలేదు. తనను నిర్లక్ష్యం చేస్తూ వేదనకు గురిచేస్తున్న ఇద్దరు బిడ్డల నుంచి తన ఆస్తులను తిరిగి ఇప్పించాలని ఆర్డీవోను కోరారు. తన పెద్దల్లుడు అప్పుల పేరుతో ఇంటిని అమ్ముకునే ప్రయత్నం చేస్తున్నాడని ఆరోపించారు.

# స్పీకర్ ఛాంబర్‌లో కాంగ్రెస్ ఎంపీల అరుపులు

## -వీడియో రిలీజ్ చేసిన మంత్రి రిజిజు



**టి మీడియా, ఫిబ్రవరి 12 ,న్యూఢిల్లీ:** పార్లమెంట్‌లో అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్య రోజు రోజుకూ వైరం పెరుగుతున్నది. పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు మరో వీడియోను రిలీజ్ చేశారు. కొన్ని రోజుల క్రితం కాంగ్రెస్ ఎంపీలు లోక్‌సభ స్పీకర్ ఛాంబర్‌లోకి వెళ్లి గట్టిగా అరిచారు. ఆ వీడియోను కాంగ్రెస్ ఎంపీలే తీసినట్లు మంత్రి రిజిజు పేర్కొన్నారు. కాంగ్రెస్ ఎంపీ జ్యోతిమణి .. కేంద్ర మంత్రి రిజిజు వైపు తన వేలెత్తి చూపి గట్టిగా అరిచినట్లు ఆ వీడియోలో ఉన్నది.
బీజేపీ ఎంపీ నిశికాంత్ దూబే సభలో మాట్లాడిన రోజున ఈ ఘటన జరిగినట్లు తెలుస్తోంది. ఆయన తన ప్రసంగంలో మాజీ ప్రధానులను విమర్శించారు. నెహ్రూ-గాంధీ కుటుంబంపై కొన్ని వ్యాఖ్యలు చేశారు. సభకు పుస్తకాలు తీసుకువచ్చిన దూబే.. ఆ పుస్తకాల్లో ఉన్న అంశాలను ప్రస్తావిస్తూ ఆయన నెహ్రూ-గాంధీ ఫ్యామిలీపై అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారు. ఆ ఘటన నేపథ్యంలో ప్రియాంకా గాంధీ, కేసీ వేణుగోపాల్ నేతృత్వంలోని కాంగ్రెస్ నేతలు స్పీకర్ ఛాంబర్‌లోకి వెళ్లి దూబేపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాహుల్ గాంధీ ఓ బుక్ నుంచి అంశాన్ని ప్రస్తావిస్తే వ్యతిరేకించారని, కానీ దూబే కొన్ని బుక్స్ నుంచి వ్యాఖ్యలు చేస్తున్నారని ఆరోపించారు.స్పీకర్ ఛాంబర్‌లో జరిగిన రభస గురించి పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి రిజిజు స్పందిస్తూ కాంగ్రెస్ నేతల ప్రవర్తనను విమర్శించారు. ప్రియాంకా, వేణుగోపాల్ లాంటి సీనియర్ నేతల ముందు అలా జరగడం శోచనీయమన్నారు. మేం ప్రతిపక్షంలో ఉన్న సమయంలో ఇలాంటి ఘటనలు జరగలేదని రిజిజు అన్నారు. రాహుల్ గాంధీ ప్రవర్తన మారుతుందని కానీ, కాంగ్రెస్ మారుతుందని కానీ ఆశించడం లేదని రిజిజు తెలిపారు. ఆ రోజున సుమారు 25 మంది ఎంపీలు స్పీకర్ ఛాంబర్‌లోకి వచ్చారని, తనను.. ప్రధాని మోదీపై ఘాటు వ్యాఖ్యలు చేశారని, కానీ తమ పార్టీ చర్చలను నమ్ముతుందని, ఎంపీలపై భౌతికదాడిని తాము ఎప్పుడూ ప్రోత్సహించలేదని రిజిజు తన పోస్టులో తెలిపారు.



# అర్ధరాత్రులు కూడా ఘాట్ రోడ్డు ఓపెన్

## -ప్రశాంతంగానే దర్శనాలు

**టి మీడియా, ఫిబ్రవరి 12 , శ్రీశైలం :**శ్రీశైలం లో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల పై జిల్లా జిల్లా కలెక్టర్ రాజకుమారి మాట్లాడుతూ... శివరాత్రి రోజున ఉదయం 2: 20 దర్శనాలు ప్రారంభించి 20 గంటలపాటు దర్శనం కల్పిస్తూ గంటకు 6 నుండి 7 వేల మందికి దర్శనం కల్పిస్తూ.. 1 లక్ష 50 వేలమందికి దర్శనం కలిగేలా చేస్తామని, దీనికి భక్తులు సహకరించాలని కోరారు. 13,14,15 రోజుల్లో ఎవరికి శ్రీస్వామి అమ్మవార్లు కనపడలేదు అనే మాట రాకుండా చూస్తామని,. క్యూ లైన్స్ పెంచి ఇబ్బందులు లేకుండా చూస్తామని అలానే శ్రీశైలంక్షేత్రానికివచ్చేభక్తులకుఇబ్బందులులేకుండాచూస్తామని జిల్లాకలెక్టర్రాజకుమారి తెలిపారు. బ్రహ్మోత్సవాలకు తెలుగు రాష్ట్రాల నుండి అలానే కర్ణాటక నుండి సుమారు వేల బస్సులు వస్తాయని.. వాటి పార్కింగ్ కూడా ఇబ్బంది లేకుండా చూస్తామన్నారు. అలాగే 13వ తేదీ నుండి 4 రోజుల వరకు రాత్రి సమయంలో కూడా పర్మిషన్ ఇస్తామన్నారు.




# కదం తొక్కిన కార్మికులు

## సార్వత్రిక సమ్మె విజయవంతం

**టి మీడియా, ఫిబ్రవరి 12 ,ముదిగొండ:**
కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని, పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను కాపాడాలని, కార్మిక ప్రజా రైతు వ్యతిరేక విధానాలను వెనక్కి తీసుకోవాలని కార్మికులు ఎన్నో పోరాటాలు ఉద్యమాల ద్వారా సాధించుకున్న హక్కులను , చట్టాలను కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుందని కార్మికులు ఆందోళన బాట పట్టారు. మోదీ డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. ముదిగొండ సర్పంచ్ కట్టకూరు ఉపేందర్ మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వానికి, అంబానీ, అదానీలకు వ్యతిరేకంగా ప్లాకార్డులు ప్రదర్శించారు. వెంటనే నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. మండల బిల్డింగ్ వర్కర్స్ కార్యదర్శి నారోజు నారోజు ఈశ్వరచారి మాట్లాడుతూ...కార్మికులు సమ్మె చేసే హక్కులను కాలరాస్తూ , అమెరికా సామ్రాజ్య విధానాన్ని మోదీ ప్రభుత్వం అనుసరిస్తుందని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం తన కార్మిక వ్యతిరేక వైఖరి మార్చుకోవాలని సూచించారు. లేనిపక్షంలో ప్రజా ఉద్యమంలో వామపక్ష పార్టీలు భాగస్వామ్యం అయ్యి కేంద్ర ప్రభుత్వ మెడలు వంచుతామని హెచ్చరించారు.డిమాండ్ చేస్తూ దేశవ్యాప్తంగా జరుగుతున్న సార్వత్రిక సమ్మెలో భాగంగా ముదిగొండ ప్రధాన సెంటర్లో నిరసన తెలుపుతు, సిఐటియు ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించిన కార్మిక సంఘాలు... కార్యక్రమంలో పాల్గొన్న ముదిగొండ సర్పంచ్ కట్టకూరు ఉపేందర్, సిఐటియు మండల కార్యదర్శి కళ్యాణ్, మండల బిల్డింగ్ వర్కర్స్ అధ్యక్షులు చెరుకుపల్లి వీరబాబు, కార్యదర్శి నారోజు బ్రహ్మం, బిల్డింగ్ జిల్లా కమిటీ నాయకులు చట్టుబోయిన వెంకటేశ్వర్లు,నారోజు ఈశ్వరచారి, లోడింగ్ వర్కర్లు తేరాల నాగేశ్వరరావు,బంక ఉపేందర్, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# హలో సారూ.. చీకట్లు తొలగేదెన్నడు




**టి మీడియా, ఫిబ్రవరి 12 , అల్లూరి :** అల్లూరి జిల్లాలోని ఆ ఏజెన్సీ గ్రామం చీకట్లో మగ్గిపోతోంది. సూర్యాస్తమయం అయితే కాగడాల వెలుతురులోనే వాళ్ళ జీవనం. ఎన్నో ఏళ్ల పోరాటంతో.. ఇటీవల వీరికి సోలార్ ప్యానల్ తో విద్యుత్ వెలుగులు అందాయి. గతంలో ఎన్నడూ లేని విద్యుత్ కాంతులు అనడంతో ఒక్కసారిగా ఆ గిరిజనులు ఎగిరి గంతేశారు. కానీ ఆ ఆనందం ఎంతకాలం నిలవలేదు.అల్లూరి జిల్లాలోని ఆ ఏజెన్సీ గ్రామం చీకట్లో మగ్గిపోతోంది. సూర్యాస్తమయం అయితే కాగడాల వెలుతురులోనే వాళ్ళ జీవనం. ఎన్నో ఏళ్ల పోరాటంతో.. ఇటీవల వీరికి సోలార్ ప్యానల్ తో విద్యుత్ వెలుగులు అందాయి. గతంలో ఎన్నడూ లేని విద్యుత్ కాంతులు అనడంతో ఒక్కసారిగా ఆ గిరిజనులు ఎగిరి గంతేశారు. కానీ ఆ ఆనందం ఎంతకాలం నిలవలేదు. సోలార్ ప్యానల్ కూడా మూలాన చేరడంతో.. సమస్య మళ్ళీ మొదటికి వచ్చింది. దీంతో కాగడలు చేత పట్టుకుని తమ గ్రామానికి విద్యుత్ వెలుగులు నింపండి మహా ప్రభో అని వేడుకుంటున్నారు. ఈపీడీసీఎల్ సిఎండి స్వీకరించిన తర్వాత.. డయల్ యువర్ సీఎండీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. అయితే ఆ గిరిజనులు.. సిఎండికి ఫోన్ చేసి. హలో సార్ మాకు కరెంటు లేదండి.. విద్యుత్ సౌకర్యాన్ని కల్పించండి సారూ అంటూ వేడుకున్నారు.అనంతగిరి మండలం మారుమూల దబ్బలపాడు విద్యుత్ సౌకర్యానికి దూరమై స్థానిక గిరిజనులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కొండలపై దట్టమైన అటవీ ప్రాంతంలోని బిక్కుబిక్కుమంటూ జీవనం సాగిస్తున్నారు. రాత్రివేళల్లో కాగడాలతో వెలుతురులో కాలం వెళ్లదీస్తున్నారు. గ్రామంలో 2013-14 లో సోలార్ విద్యుత్ ప్లాంట్ ఏర్పాటు చేశారు. మూడేళ్ల వరకు బాగానే పనిచేసింది. ఆ తరువాత మూలకు చేరింది. అయితే, అప్పటి నుంచి గిరిజనులు చీకటి పడితే.. కాగడాల మధ్య జీవనాన్ని సాగించాల్సి వస్తోంది. గతంలో ఈ ప్రాంతంలో 24 కుటుంబాలు జీవనం సాగించేవి. గ్రామంలో కనీస సౌకర్యాలు లేకపోవడంతో పెదరావకొండ కిందకు 15 కుటుంబాల గిరిజనులు దిగి వచ్చేశారు. మిగిలిన కుటుంబాలు కొండపైనే జీవనం సాగిస్తున్నాయి.విద్యుత్ సౌకర్యం లేక రాత్రివేళల్లో వన్యప్రాణుల మధ్య కాలాన్ని భయం భయంగా వెళ్లియాల్సి వస్తోందని గిరిజనులు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సోలార్ విద్యుత్ ప్లాంట్ కు మరమ్మతులు చేపట్టి అందుబాటులోకి తేవాలని అభ్యర్థిస్తున్నారు. లేకుంటే తమ గ్రామానికి శాశ్వత విద్యుత్ సౌకర్యం కల్పించాలని వేడుకుంటున్నారు. తమ మొర ఆలకించి సమస్య తీర్చాలని కోరుతున్నారు ఆ గిరిజనులు..

# ప్రతీ కంపెనీ క్రెడిబులిటీ ఉన్నవే..

## -అయానా, గయానా కంపెనీలకు భూములు ఇవ్వలేదు

**టి మీడియా, ఫిబ్రవరి 12 ,అమరావతి:**ఆంధ్రప్రదేశ్ శాసనమండలిలో వైసీపీ, నారా లోకేష్ మధ్య మాటల యుద్ధం నడుస్తోంది. మండలిలో భూ కేటాయింపులపై వాడివేడి చర్చ నడుస్తోంది. కంపెనీలకు 99 పైసలకు ఎకరం భూములిచ్చారనే అంశంపై వాగ్వాదం నడిచింది. భూములిచ్చినట్లు నిరూపిస్తే రాజీనామా చేస్తానని గతంలోనే ఛాలెంజ్ చేశానని, వాళ్లు ఆధారాలు తీసుకురాలేకపోయారని మంత్రి లోకేష్ అన్నారు. క్రెడిబులిటీ ఉన్న కంపెనీలకే భూములు ఇస్తున్నాం అని లోకేష్ స్పష్టం చేశారు. రియల్ ఎస్టేట్ సంస్థలకు భూములు ఎలా ఇస్తారు? అని శాసనమండలి విపక్షనేత బొత్స సత్యనారాయణ ప్రశ్నించారు. రహేజా రియల్ ఎస్టేట్ వ్యవస్థ కాదని మంత్రి అచ్చెన్నాయుడు బదులిచ్చారు.శాసన మండలిలో మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ... 'విశాఖను ఐటీ క్యాపిటల్‌గా చేయాలని ప్లాన్ ప్రకారం ముందుకు వెళుతున్నాం. ఇరవై లక్షల ఉద్యోగాలు కల్పిస్తాం. ఉద్యోగాల కల్పన మా ప్రభుత్వ లక్ష్యం. ప్రభుత్వానికి ఆదాయం తగ్గినా ఇచ్చిన మాట నిలబెట్టుకుంటాం. ఐటీ రంగంలో ఐదు కంపెనీలలో ఐదు లక్షల ఉద్యోగాల కల్పన మా లక్ష్యం. దేశంలో నే 23.5శాతం పెట్టుబడులు ఏపీకి వస్తున్నాయి' అని అన్నారు. శాసనమండలి విపక్షనేత బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ.. 'వైజాగ్‌లో 2006లోనే ఐటీ ఎకో సిస్టమ్ ఏర్పాటు చేశాం. 2019 వైఎస్ జగన్ అధికారంలోకి వచ్చాక అదానీ డేటా సెంటర్ వచ్చింది. వైజాగ్‌లో చంద్రబాబు కుటుంబ సభ్యులకు ఐదు వేల కోట్ల భూములు ఇస్తున్నారు. గీతంకి భూములు కేటాయింపుపై వాక్ ఔట్ చేస్తున్నాం' అని అన్నారు. భూ కేటాయింపుల ప్రశ్నకు ప్రభుత్వ సమాధానానికి నిరసనగా ఆ ప్రశ్న నుంచి వైసీపీ ఎమ్మెల్సీలు వాకౌట్ చేశారు.శాసనమండలిలో 99 పైసలుకు పరిశ్రమలకు భూములు కేటాయింపుపై వైసీపీ ఎమ్మెల్సీ మాధవరావు ప్రభుత్వానికి ప్రశ్న వేయగా.. ఐదు కంపెనీలకు 99 పైసలకు భూములు కేటాయించినట్లు మంత్రి లోకేష్ తెలిపారు. 'గత 20 నెలల్లో ఏయే కంపెనీలకు 99 పైసలకే భూములు ఇచ్చారు. ఎవరికి ఎన్ని ఎకరాలు ఎంత ధరకు ఇచ్చారో చెప్పలేదు. గతేడాది ప్రారంభమైన కంపెనీలకు కూడా 99 పైసలుకే భూములిచ్చారు. విజయవాడలో రూ.156 కోట్ల పెట్టుబడులకు రూ.600 కోట్ల విలువైన భూములిచ్చారు. అమరావతికి టెండర్లు పిలిచారు. లూలు సంస్థకు ఎందుకు టెండర్లు పిలవలేదు. రూ.3 వేల కోట్ల విలులైన భూమిని రియల్ ఎస్టేట్ సంస్థకు 99 పైసలుకే లీజుకు ఇచ్చారు. రియల్ ఎస్టేట్ సంస్థలు స్థలాలు కొనుక్కోలేవా. 5 వేల కోట్ల విలువైన భూములను విశాఖలోని ఓ విద్యాసంస్థ తమ ఆధీనంలో ఉంచుకుంది. ఆ సంస్థ కేవలం తాము వెయ్యి కోట్ల విలువైన భూమినే ఆక్రమించామని చెప్తోంది. వెయ్యి కోట్ల విలువైతే భూములను ఆక్రమించొచ్చా?' అని ఎమ్మెల్సీ మాధవరావు అడిగారు.మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ... 'ఎంవోయూలన్నీ క్లారిటీగా ఉన్నాయి. 99 పైసలుకి 5 కంపెనీలకు మాత్రమే భూములు కేటాయించాం. కాగ్నిజెంట్, టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్, ఏఎన్ఎస్సార్ గ్లోబల్, రహేజా, మదర్స్ అండ్ ఇంటర్నేషనల్ కు 99 పైసలుకే భూములిచ్చాం. హైదరాబాద్లో రహేజా మైండ్ స్పేస్లో లక్ష మంది ఐటీ రంగంలో పనిచేస్తున్నారు. రహేజా గ్లోబల్ బిల్డ్ కాపబులిటీ సెంటర్లు నిర్మిస్తుంది. మేం భూములిచ్చిన ప్రతీ కంపెనీ క్రెడిబులిటీ ఉన్నవే. రహేజా వాళ్ళు లక్ష ఎకరాల్లో నిర్మాణాలు చేసి సాఫ్ట్వేర్ కంపెనీలకు అద్దెకు ఇస్తారు. మేము పారదర్శకంగానే వాళ్లకు భూములు ఇస్తున్నాం. దానివల్ల వాళ్లు చేసిన నిర్మాణాల్లో పెద్ద ఎంఎన్సీ కంపెనీలకు ఇచ్చాం తప్ప అయానా.. గయానా కంపెనీలకు ఇవ్వలేదు' అని బదులిచ్చారు.



# ఆర్ఆర్‌బీ రైల్వే పరీక్షల తేదీలు మారాయోచ్..

## -కొత్త షెడ్యూల్




**టి మీడియా, ఫిబ్రవరి 12 , హైదరాబాద్:** దేశ వ్యాప్తంగా ఉన్న రైల్వే రీజియన్లలో ఆర్ఆర్‌బీ జూనియర్ ఇంజనీర్ , డిపో మెటీరియల్ సూపర్ ఇన్ టెండెంట్ , కెమికల్ ఓ మెటలర్జికల్ అసిస్టెంట్ పోస్టుల భర్తీకి ఇటీవల నోటిఫికేషన్ విడుదలైన సంగతి తెలిసిందే. ఈ పోస్టులకు సంబంధించిన ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ ఇప్పటికే పూర్తవగా కంప్యూటర్ ఆధారిత పరీక్ష 1త్వరలోనే జరగనుంది. అయితే గతంలో విడుదల చేసిన ప్రకటన మేరకు ఈ పరీక్షలు ఫిబ్రవరి 19, 20, 25 తేదీల్లో జరగవల్సి ఉంటుంది.తాజాగా ఈ తేదీల్లో మార్పు చేస్తున్నట్లు రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డు (ఆర్ఆర్‌బీ) ప్రకటన వెలువరించింది. ఈ మేరకు ఫిబ్రవరి 10న బోర్డు కొత్త షెడ్యూల్‌ను విడుదల చేసింది. తాజా నోటిఫికేషన్ ప్రకారం ఫిబ్రవరి 19, 20, 25 తేదీల్లో పరీక్ష నిర్వహించనున్నట్లు ఆర్ఆర్‌బీ వెల్లడించింది. మొత్తం 2,570 ఖాళీల భర్తీకి ఆర్ఆర్‌బీ ఈ నోటిఫికేష్ విడుదల చేసిన సంగతి తెలిసిందే. పరీక్ష తేదీకి 10 రోజుల ముందు సిటీ ఇంటిమేషన్ స్లిప్‌లు విడుదల చేస్తారు. ఇక పరీక్షకు 4 రోజుల ముందు అడ్మిట్ కార్డులను అభ్యర్థులకు అందుబాటులోకి తీసుకువస్తారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా కోర్టుల్లో ఖాళీగా ఉన్న 859 ఉద్యోగాల భర్తీకి తెలంగాణ హైకోర్టు ఇటీవల నోటిఫికేషన్ విడుదల చేసిన సంగతి తెలిసిందే. ఈ పోస్టులకు ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్లు రేపటితో ముగియనున్నాయి. అర్హత, ఆసక్తి కలిగిన అభ్యర్థులు ఫిబ్రవరి 13, 2026వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు. జనరల్, బీసీ అభ్యర్థులు రూ.600, ఎస్సీ, ఎస్టీ, ఈడబ్ల్యూఎస్, పీడబ్ల్యూడీ, ఈఎస్ఎం అభ్యర్థులు రూ.400 చొప్పున రిజిస్ట్రేషన్ సమయంలో దరఖాస్తు ఫీజు కింద చెల్లించవల్సి ఉంటుంది.

# మున్సిపల్ ఓట్ల లెక్కింపు కు రంగం సిద్ధం


## -జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్



**టీ మీడియా, ఫిబ్రవరి 12, రామకృష్ణాపూర్:**క్యాతనపల్లి మున్సిపాలిటీ రామకృష్ణాపూర్ లో 2వ సాధారణ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఈ నెల 13వ తేదీన జరగనున్న ఓట్ల లెక్కింపు ప్రక్రియ కొరకు పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉన్నామని జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ కుమార్ దీపక్ గురువారం తెలిపారు.ఎన్నికల నిర్వహణలో క్యాతనపల్లి మున్సిపల్ పరిధిలోని సూపర్ బజార్ ఏరియాలో గల ఆర్కెసిఓఏ క్లబ్ లో లెక్కింపు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పారు.క్యాతనపల్లి మున్సిపాలిటీకి అదనపు సిబ్బందితో కలిపి 24 మంది కౌంటింగ్ సూపర్వైజర్లు, 48 మంది కౌంటింగ్ సహాయకులను కేటాయించడం జరిగిందని రౌండ్ కి ఒక వెయి ఓట్ల చొప్పున లెక్కించడం జరుగుతుందని తెలిపారు.ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో సజావుగా సాగేలా అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకోవడం జరుగుతుందని చెప్పారు.

# 2029 ఏప్రిల్‌లో జమిలి ఎన్నికలు

**- సీఎం రేవంత్‌రెడ్డి**



**టీ మీడియా, ఫిబ్రవరి 12, హైదరాబాద్ బ్యూరో:** 2029 ఏప్రిల్‌లో జమిలి ఎన్నికలు జరుగుతాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. అప్పుడే తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు ఉంటాయని పేర్కొన్నారు. నియోజకవర్గాల పునర్విభజన జరుగుతుందని ఆయన వెల్లడించారు. నూటికి నూరు శాతం తన ప్రభుత్వంలో ఫోన్ ట్యాపింగ్ లేదని స్పష్టం చేశారు. దిల్లీలో మీడియా ప్రతినిధులతో ఇష్టాగోష్టిగా మాట్లాడిన రేవంత్ రెడ్డి ఈ వ్యాఖ్యలు చేశారు.
కేంద్రబడ్జెట్‌లో తెలంగాణకు బుల్లెట్ ట్రైన్ ప్రాజెక్టు వచ్చిందని, హైదరాబాద్ నగరాన్ని బుల్లెట్? ట్రైన్ హబ్?గా మారుస్తామని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. ఆ ప్రాజెక్టుకు సంబంధించిన ప్రతిపాదనలను కేంద్రమంత్రికి ఇచ్చామన్నారు. ఫ్యూచర్?సిటీ, ఎయిర్?పోర్టునకు సమీపంలో 500-700 ఎకరాలు ఇవ్వాలనుకుంటున్నామని వెల్లడించారు. అమీర్‌పేటలో ఎన్టీఆర్ విగ్రహం పెట్టితీరుతామని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. నందమూరి తారకరామారావుకు భారతరత్న ఇవ్వాలని ప్రతిపాదిస్తానని తెలిపారు. నిబంధనల ప్రకారమే సింగరేణి టెండర్లు 2018లో తెచ్చిన నిబంధనల ప్రకారమే సింగరేణిలో టెండర్లు జరిగాయని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. సింగరేణి టెండర్లపై ప్రతి డాక్యుమెంట్?ను అసెంబ్లీలో పెడతానన్నారు. ఆరోపణలు తప్పని తేలితే కిషన్?రెడ్డి క్షమాపణలు చెబుతారా అని రేవంత్ రెడ్డి సవాల్ విసిరారు. సింగరేణి సంస్థ అప్పులు తమ హయాంలో పెరగలేదన్నారు. కేసీఆర్? పెట్టిన బకాయిలే ఎక్కువగా ఉన్నాయని వివరించారు. సింగరేణి విషయంలో కేసీఆర్?ను కిషన్?రెడ్డి ఎందుకు ప్రశ్నించలేదన్నారు. మొత్తగా ఉన్నానని తనను మాత్రమే ఆయన ప్రశ్నిస్తున్నారని పేర్కొన్నారు.
కిషన్?రెడ్డి లేఖ రాస్తే ఫోన్?ట్యాపింగ్ కేసు సీబీఐకి
తన ప్రభుత్వంలో నూటికి నూరుశాతం ఫోన్?ట్యాపింగ్ లేదని రేవంత్ రెడ్డి అన్నారు. తాను ప్రజల అభిప్రాయాన్ని మాత్రమే తెలుసుకుంటానని ఆయన తెలిపారు. నాలుగు గోడల మధ్య జరిగే వ్యవహారం తనకు అవసరం లేదని వివరించారు. ఎస్?ఐబీ ఫిర్యాదుతోనే కేసు దర్యాప్తు జరుగుతోందని వివరించారు. ఎస్?ఐబీలో పరికరాల మాయంతోనే కేసు బయటపడిందన్నారు. కిషన్?రెడ్డి లేఖ రాస్తే ఫోన్? ట్యాపింగ్ కేసు కూడా సీబీఐకి ఇస్తామని రేవంత్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్?కు రాజకీయ ప్రత్యర్థులే తప్ప శత్రువులు లేరని రేవంత్ రెడ్డి చెప్పారు. కాళేశ్వరంపై సీబీఐ దర్యాప్తు కోరుతూ లేఖరాసి 6 నెలవుతుందని, కేంద్రం ఇంతవరకు ఎందుకు నిర్ణయం తీసుకోలేదని రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. విద్యుత్? కొనుగోలు వ్యవహారం కేసును త్వరలోనే సీబీఐకి ఇస్తామని ఆయన వెల్లడించారు.

## పట్టుదలతో చదివి.. ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

- **గురుకుల పాఠశాల వార్షికోత్సవంలో జోనల్ అధికారి**



**టి మీడియా,ఫిబ్రవరి 12,ధర్మారం:** విద్యార్థులు క్రమశిక్షణతోకూడినపట్టుదలతోచదువుకొని వార్షికపరీక్షల్లోఉత్తమ ఫలితాలు సాధించాలని కాలేశ్వరం జోన్ అధికారి సిహెచ్.గిరిజ తెలిపారు.పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలంలోని మల్లాపూర్ గురుకుల పాఠశాల/కళాశాలలో గురువారం వార్షికోత్సవం, వేడుకలు,విడుకొలు కార్యక్రమాలు ప్రిన్సిపల్ అరుణ అధ్యక్షతన అత్యంత వైభవంగా జరిగాయి.ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా డి.సి.ఓ శ్రీనివాస్ హాజరయ్యారు .కార్యక్రమంలో భాగంగా బి.ఆర్.అంబేద్కర్చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా జోనల్ అధికారి గిరిజ మాట్లాడుతూ.ఈ సంవత్సరం 10వ తరగతి విద్యార్థులు,ఇంటర్మీడియట్ విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణతసాధించిపాఠశాలకు మంచి పేరు ప్రకృతలు తల్లితండ్రుల ఆశయాలను నెరవేర్చాలని అన్నారు. పరీక్షల సమయంలో ఒత్తిడికి లోనవ్వకుండా ఎలా సిద్ధమవ్వాలోవిద్యార్థులకుపలుసూచనలు చేశారు.కేవలం విద్య మాత్రమే కాకుండా, సంస్కారం,విలువలను అలవర్చుకోవాలని, గురువుల పట్లఎల్లప్పుడూ కృతజ్ఞతతో ఉండాలనిహితవుపలికారు..ఈ వేడుకలో వైస్ ప్రిన్సిపల్ అనూష,వెంకటలక్ష్మి,సూపరింటెండెంట్మోషన్అలీ,పేరెంట్స్కమిటీమాజీచైర్మన్పుంచుమల్లేశం,ఉపాధ్యాయులుశ్రీలత,శ్వేత,రుసేంద్రమని,హేమ, విజయలక్ష్మి,అతియా ఫాతిమా,స్రవంతి,రజిత విద్యార్థులు పాల్గొన్నారు.




## కార్మికుల కష్టాలను
# తీర్చడానికే ఎర్రజెండా

**ఏఐటీయూసీ రాష్ట్ర నాయకులు వి.ఎస్. బోస్**

**టీ మీడియా, ఫిబ్రవరి 12, ఘట్ కేసర్ :** కార్మికులకు అండగా వారి కష్టాలను తీర్చడానికి ఎర్రజెండా నిరంతరం పనిచేస్తుందని ఏఐటీయూసీ రాష్ట్ర నాయకులు వివిస్ బోస్ అన్నారు. ఘట్ కేసర్ లో గురువారం నిర్వహించిన కార్మికుల దేశవ్యాప్త సమ్మె విజయవంతం అయ్యింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఏఐటీయూసీ రాష్ట్ర నాయకులు వి.ఎస్. బోస్, కె. జయచంద్ర, సిఐటియు నాయకులు చింతల యాదయ్య, సిపిఎం మండల కార్యదర్శి నార్కట్ పల్లి సబిత, సిపిఐ మండల కార్యదర్శి లొట్టి ఈశ్వర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 29గా ఉన్న లేబర్ కోడ్లను నాలుగు లేబర్ కోడ్లుగా చేసి కార్మికులను కష్టాలపాలు చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.మున్సిపల్ కార్మికులకు కనీస వేతనం రూ. 26వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మధ్యాహ్న భోజన కార్మికుల రూ. 16 వేలు జీతం ఇచ్చి వెంట వెంటనే బిల్లులు అందజేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్రంలో ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్లను ఉపసహరించుకోవాలని, లేదంటే దేశవ్యాప్తంగా అనేక పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. కార్మిక కష్టాలను తీర్చడానికి ఎర్రజెండా నిరంతరం పనిచేస్తుందని వివరించారు.బహిరంగ సభకు ముందు ఘట్కేసర్ లో పెద్ద ర్యాలీ తీయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు మున్సిపల్ అధ్యక్ష కార్యదర్శులు చంద్రమౌళి, అశోక్, చంద్రశేఖర్, అశోక్, ఎల్లమ్మ, మధ్యాహ్న భోజన కార్మికుల కార్యదర్శి కవిత, ఏఐటియుసి మున్సిపల్ వర్కర్ల కార్యదర్శి రామచందర్, మండల ఉపాధ్యక్షురాలు సునీత దేవి ఎన్ పి ఆర్ డి జిల్లా అధ్యక్షుడు చంద్రమోహన్ తదితరులు పాల్గొన్నారు




## లేబర్ కోడ్స్ రద్దుకై
# కదం తొక్కిన కార్మిక లోకం

**టీ మీడియా, ఫిబ్రవరి 12, మంథని:** దేశవ్యాప్త సమ్మెలో భాగంగా గురువారం మంథని పట్టణంలో సిఐటియు ఆధ్వర్యంలో ఉద్యోగ కార్మికులు కదం తొక్కారు. మంథని మున్సిపల్ కార్యాలయం నుండి ర్యాలీ ప్రదర్శనతో తాసిల్దార్ కార్యాలయానికి వెళ్లి తాసిల్దార్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బూడిద గణేష్ మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం ప్రజాస్వామికంగా తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్లను వెనక్కి తీసుకోవాలని గ్రామీణ ప్రాంతాలలో పేదలకు ఆసరగ ఉన్న గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని తొలగించడం చాలా అన్యాయమని అన్నారు.జి రాంజీ పథకాన్ని రద్దుచేసి గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. అలాగే 2025 విద్యుత్ సవరణ బిల్లును రైతు చట్టాలను ఉపసంహరించుకోవాలని, అంగన్వాడీలకు కనీస వేతనం అమలు చేసి రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని మున్సిపల్ గ్రామపంచాయతీ కార్మికుల పర్మినెంట్ చేసి, కానీస వేతనం అమలు చేయాలని కోరారు. హాస్పిటల్ కార్మికులకు కార్పొరేషన్ ఏర్పాటు చేసి వేతనాలు పెంచి నెల నెల నేరుగా వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఆర్ల సందీప్, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు గొర్రెంకల సురేష్, సీఐటీయూ నాయకులు మల్లేష్, చందు గట్టయ్య, భాగ్య, పోచమ్మ, సుగుణ, సుజాత, భాగ్య, రజిత, శ్రావణ్, కొమురయ్య, తదితరులు పాల్గొన్నారు.

టీ-మీడియా పత్రిక
న్యూస్ వెబ్‌సైట్ కోసం
స్కాన్ చేయండి.. స్పాట్ న్యూస్
స్పీడ్‌గా తెలుసుకోండి
శనగపాటి మురళీకృష్ణ, ఇండిపెండెంట్ జర్నలిస్ట్
టీ-మీడియా (డిజిటల్) కుటుంబం
GSTIN:36FDKPS1308P1ZX
టి-మీడియా
సామాజికం ... ప్రజల పక్షం...
Spot Speed NEWS
T MEDIA
epaper,www.tmedia.net.in YouTube facebook

# ఉద్యోగులకు నగదు రహిత వైద్య సేవలు

## పది రోజుల్లో ప్రారంభం

**-సీఎస్ రామకృష్ణారావు అధ్యక్షతన సమావేశం**



**టీ మీడియా, ఫిబ్రవరి 12, హైదరాబాద్ బ్యూరో :** పెన్షనర్లతో పాటు వారి డిపెండెంట్లు 12 లక్షల 84వేల ఉన్నారని తెలిపారు. ఎంప్లాయిస్ హెల్త్ కేర్ ట్రస్ట్?లో ఉద్యోగ సంఘాల నుండి ఆరుగురు ప్రతినిధులు, పెన్షనర్ల నుండి ఇద్దరు సభ్యులుంటారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల నుంచి ఒకరిని ట్రస్టు సీఈవోగా నియమిస్తారు. త్వరలో మార్గదర్శకాలు రూపొందించడంతో పాటు భవిష్యత్తులో అవసరమైన మార్పులు, చేర్పులు చేయనున్నట్లు సీఎస్ తెలిపారు. ప్రభుత్వ రంగ సంస్థలు, మోడల్ స్కూల్స్, గురుకులాల సిబ్బందికి కూడా ఈహెచ్ఎస్ వర్తింప చేయాలని ఉద్యోగ సంఘాలు కోరగా పథకం ప్రారంభమైన తర్వాత ట్రస్టులో తీర్మానం చేయవచ్చునని సూచించారు. పక్క రాష్ట్రాల్లో అత్యవసరంగా చికిత్స పొందినప్పుడు ఈహెచ్?ఎస్? వర్తింపజేసే విషయం కూడా పరిశీలిస్తామని తెలిపారు. నగదు రహిత వైద్య సేవల కోసం ఇప్పటి వరకు 515 ఆసుపత్రులను గుర్తించినట్లు అధికారులు వివరించారు. సమావేశంలో ఉన్నతాధికారులు సీవీ ఆనంద్, మహేష్ దత్ ఎక్కా, సందీప్ కుమార్ సుల్తానియా, ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధుహాజరయ్యారు.ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, విశ్రాంత ఉద్యోగులకు నగదు రహిత ఆరోగ్య సేవలను రాజీవ్ ఆరోగ్యశ్రీ ట్రస్టు ద్వారా అమలు చేస్తున్నారు. ఇప్పటివరకు ఈ సేవలను ఉచితంగా అందించినప్పటికీ అవి నామమాత్రంగా ఉంటున్నాయి. ప్రైవేట్? హాస్పిటళ్లకు బకాయిలు సకాలంలో చెల్లించకపోవడంతో ఉద్యోగుల కార్డులు ఆసుపత్రుల్లో సరిగా చెల్లుబాటు కావడం లేదు. మొదట బిల్లులు చెల్లించి రీయింబర్స్‌మెంట్‌కు అప్లై చేసుకున్నా బిల్లుల్లో సగం మొత్తం కూడా తిరిగి రావడం లేదు. నూతనంగా అమలు అయ్యే పథకంలో ఉద్యోగుల బేసిక్ నుంచి ఒకటిన్నర శాతం డబ్బు భాగస్వామ్యంతో నూతన మార్గదర్శకాలు విడుదల చేసేందుకు ప్రభుత్వం సిద్ధం అయినట్లు తెలుస్తోంది. ఉదాహరణకు ఒక ప్రభుత్వ ఉద్యోగికి రూ.50 వేల బేసిక్ ఉంటే నెలకు రూ.750 వరకు నూతన పథకంలో ఉద్యోగి కాంట్రిబ్యూషన్‌గా చెల్లించాల్సి ఉంటుందని సమాచారంతొలుత ఈ పథకాన్ని బీమా విధానంలో అమలు చేయాలనుకున్నా తరువాత ట్రస్టు విధానంలోనే అమలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. రాజీవ్ ఆరోగ్యశ్రీ ట్రస్టు పర్యవేక్షణలోనే ఇది కొనసాగనుందని సమాచారం.

## ఒకప్పుడు చేతిలో
# తుపాకులు, బాంబులు

**- ఇప్పుడు కుట్టు మిషన్లు, ఢోలక్‌లు, హార్మోనియంలు**

**టీ మీడియా, ఫిబ్రవరి 12,కాంకేర్ :**



ఒకప్పుడు తుపాకులు పట్టుకున్న చేతులు ఇప్పుడు కుట్టు మిషన్లను నడుపుతున్నాయి. బాంబులు, గన్‌పౌడర్ తయారు చేసిన చేతులు ఇప్పుడు ఢోలక్‌లు, హార్మోనియంలను వాయిస్తున్నాయి. హింసా మార్గాన్ని ఎంచుకున్న ఆ చేతులే శాంతి సందేశాన్ని వ్యాపింపజేస్తున్నాయి. నక్సలైట్లలో ఆ మార్పు ఎందుకు వచ్చింది? వారు ఆయుధాలను వీడడానికి గల కారణాలు ఏంటి? ఏయే రంగాల్లో వారు ట్రైనింగ్ తీసుకుంటున్నారు? తదితర విషయాలు తెలుసుకుందాం.

### మాజీ నక్సలైట్లకు ట్రైనింగ్

ఛత్తీస్‌గఢ్ కాంకేర్ జిల్లా భానుప్రతాపుర్ బ్లాక్‌లోని చౌగెల్ గ్రామంలో నక్సల్ పునరావాస విధానం కింద ఆయుధాలను వీడి జనజీవన స్రవంతిలో కలిసిన మాజీ నక్సలైట్లకు ప్రభుత్వం శిక్షణ ఇస్తోంది. మాజీ నక్సలైట్లు స్వయం ఉపాధిని పొందడానికి టైలరింగ్, డ్రైవింగ్, వడ్రంగి పని, ఎలక్ట్రీషియన్ వర్క్ వంటి వాటిని నేర్పిస్తోంది. చౌగెల్ గ్రామంలో ఏర్పాటు చేసిన శిక్షణా శిబిరంలో 40మంది ట్రైనింగ్ తీసుకుంటున్నారు. అలాగే వారికి నైపుణ్యాభివృద్ధి కోర్సులను నేర్పిస్తోంది. ఆ తర్వాత మాజీ నక్సలైట్లు సొంతంగా వ్యాపారాలను ప్రారంభించేందుకు ప్రభుత్వం వారికి అండగా నిలుస్తుంది.

### ఆయుధాలను వదిలి, నైపుణ్యాలను నేర్చుకునే దిశగా మాజీ నక్సలైట్లు

చౌగెల్ గ్రామంలో ఏర్పాటు చేసి క్యాంప్‌లో జనజీవన స్రవంతిలో కలిసిపోయిన పురుష, మహిళా మాజీ నక్సలైట్లు డ్రైవింగ్, కుట్టుపని, వడ్రంగి పని, ఎలక్ట్రికల్ వర్క్ వంటి వివిధ వృత్తులలో శిక్షణ పొందుతున్నారు. కొన్నేళ్లుగా నక్సల్స్ హింసలో మగ్గిపోయిన బస్తర్ డివిజన్ ఇప్పుడిప్పుడే అభివృద్ధి పథంలోకి అడుగుపెడుతోంది. ఒకప్పుడు ఆయుధాలు చేతపట్టిన చేతులు ఇప్పుడు వాటిని విడిచిపెడుతున్నాయి. అడవులను వదిలి శిక్షణ శిబిరాలకు వెళ్లి నైపుణ్యాలను నేర్చుకుంటున్నాయి. అందుకు ప్రభుత్వం వారికి అండగా నిలుస్తోంది. నక్సల్ పునరావాస విధానం-2025 కింద మాజీ నక్సలైట్లకు సృజనాత్మక, ఉపాధి ఆధారిత వృత్తులలో ట్రైనింగ్ ఇస్తోంది.

### బీఎస్ఎఫ్ శిబిరంలో ట్రైనింగ్

కాగా, ఈ ట్రైనింగ్‌ను భానుప్రతాప్‌పుర్ డెవలప్‌మెంట్ బ్లాక్‌కు ఆనుకుని ఉన్న చౌగెల్ గ్రామంలోని బీఎస్ఎఫ్ శిబిరంలో నిర్వహిస్తున్నారు. ఇక్కడే మాజీ నక్సలైట్లుకు 1-8 తరగతుల వరకు విద్యను భోదిస్తున్నారు. 20 మందిని ఒక్కో బ్యాచ్‌గా విభజించి నైపుణ్యాలను పెంపొందించుకోవడానికి శిక్షణ ఇస్తున్నారు. దీంతో మాజీ నక్సలైట్లు హర్షం చేస్తున్నారు.

### డ్రైవింగ్ నేర్చుకుంటున్న మాజీ నక్సలైట్

మన్వైర్ తరం కొన్నాళ్ల పాటు నక్సలైట్‌గా పనిచేశారు. కొన్నాళ్ల క్రితం అతడు ఆయుధాలను వీడి జనజీవన స్రవంతిలో కలిశాడు. ఇప్పుడు చౌగెల్ గ్రామంలోని ఏర్పాటు చేసిన శిబిరంలో ఫోర్ వీలర్ డ్రైవింగ్‌ను నేర్చుకుంటున్నాడు. "గత రెండు వారాలుగా నేను డ్రైవింగ్ నేర్చుకుంటున్నాను. మాకు డ్రైవింగ్‌కు సంబంధించిన అన్ని విషయాలను ట్రైనర్ నేర్పిస్తున్నాడు. డ్రైవింగ్ నేర్చుకోవాలనే నా కోరిక చివరకు నెరవేరబోతోంది." అని మన్వైర్ తరం పేర్కొన్నారు.

### క్యారమ్ ఆడుతున్నారు, సంగీత వాయిద్యాలను ప్లే చేస్తున్నారు

జగదేవ్ కొర్రామ్, రాజు నురుతి, బిర్సింగ్ మాండవి, మైను నేగి, సనౌ గవాడే, మంకి నేతం, సామ్కో నురుతి, ఉంగి కొర్రం, రామోతి కవాచి, మంకేర్ హుపెండి, డాలీ సలాం, గెంజో హుపెండి వంటి మాజీ నక్సలైట్ల వారి ఆసక్తకి అనుగుణంగా డ్రైవింగ్, వడ్రంగి పని, టైలరింగ్, ఎలక్ట్రికల్ వర్క్ వంటివాటిని నేర్చుకుంటున్నారు. అలాగే ట్రైనింగ్ శిబిరంలో వినోదం కోసం క్యారమ్ ఆడడం, సంగీత వాయిద్యాలు (ఢోలక్, హార్మోనియం) వాయించడం, వివిధ క్రీడలు ఆడడం వంటివి చేస్తున్నారు. భవిష్యత్తులో పుట్టగొడుగుల ఉత్పత్తి, వివిధ సృజనాత్మక, స్వయం ఉపాధి ఆధారిత కోర్సులలో ట్రైనింగ్ అందిస్తామని వెల్లడించారు.




## మహిళల భద్రతా పెన్షన్ పథకాన్ని ప్రారంభించిన కేరళ

**మొదటి దశలో 10 లక్షలకు పైగా లబ్ధి**

**టీ మీడియా, ఫిబ్రవరి 12,తిరువనంతపురం:** కేరళ ప్రభుత్వం మహిళా భద్రతా పెన్షన్ పథకాన్ని ప్రారంభించింది. ప్రస్తుతం ఉన్న సామాజిక భద్రతా వలయానికి వెలుపల ఉన్న ఆర్థికంగా వెనుకబడిన నేపథ్యాల నుండి వచ్చిన మహిళలు, ట్రాన్స్ జండర్ లకు ఈ పథకం ప్రత్యక్ష ఆర్థిక సహాయాన్ని అందిస్తుంది. గురువారం తిరువనంతపురంలో జరిగిన ఓ కార్యక్రమంలో ముఖ్యమంత్రి పినరయి విజయన్ ఈ పథకాన్ని లాంఛనంగా ప్రారంభించారు, ప్రారంభమైన వెనువెంటనే లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలకు పెన్షన్ చెల్లింపులు జమయ్యాయి. ఈ పథకం కింద 35 నుంచి 60 ఏళ్ల మధ్య వయస్సు గల అర్హులైన లబ్ధిదారులకు నెలకు రూ.1,000 పెన్షన్ లభిస్తుంది. మొదటి దశలోనే 10,58,752 మంది లబ్ధిదారులకు పింఛన్ అందుకోనున్నారు. దీనికోసం ప్రభుత్వం రూ.105.87 కోట్లు కేటాయించింది. ఈ పింఛన్ కోసం 15,88,267 మంది దరఖాస్తులు చేసుకున్నారు.దఈ సందర్భంగా ముఖ్యమంత్రి ప్రసంగిస్తూ, లింగ న్యాయం, సామాజిక సమానత్వాన్ని బలోపేతం చేయడానికి ఉద్దేశించిన ఒక ముఖ్యమైన అడుగుగా అభివర్ణించారు. ఈ పెన్షన్, కొంతవరకు ఆర్థిక స్వయంప్రతిపత్తిని అందించడానికి రూపొందించబడింది, మహిళలు, ట్రాన్స్ ఉమెన్ గౌరవంగా, నిర్భయంగా జీవించడానికి వీలు కల్పిస్తుంది అని విజయన్ అన్నారు. 1957లో ఈఎంఎస్ నంబూద్రిపాద్ నేతృత్వంలోని మొదటి వామపక్ష ప్రభుత్వం అందించిన విధానాల ద్వారా కేరళ అభివృద్ధి పథం రూపుదిద్దుకున్నదని ఆయన అన్నారు. సామాజిక పురోగతి కొనసాగింపులో భాగమే ఇటీవల ప్రారంభించిన ఉచిత డిగ్రీ విద్య నిర్ణయమని ఆయన ఉదహరించారు.జెండర్ బడ్జెట్ లో కేరళ యొక్క మార్గదర్శక పాత్రను కూడా ముఖ్యమంత్రి హైలైట్ చేశారు, అన్ని శాఖలలో మహిళల కోసం ప్రణాళిక నిధులలో ప్రత్యేక వాటాను కేటాయించిన మొదటి రాష్ట్రం కేరళ అని పేర్కొన్నారు. ప్రస్తుత బడ్జెట్లో గణనీయమైన భాగం మహిళా కేంద్రీకృత కార్యక్రమాల వైపు మళ్లించబడిందని ఆయన అన్నారు. 'కుటుంబశ్రీ' వంటి క్షేత్ర స్థాయి కార్యక్రమాలు మహిళల సామూహిక సాధికారతను మరింత బలోపేతం చేసేందుకు ఉపయోగపడతాయని ఆయన అన్నారుకాగా, ఉద్యోగార్థులైన యువతకు మద్దతు ఇవ్వడానికి ఉద్దేశించిన 'కనెక్ట్ టు వర్క్' స్కాలర్ షిప్ ప్రోగ్రామ్ జనవరి 20న ప్రారంభమైంది. మొదటి దశలో 10,000 మంది లబ్ధిదారులకు ఒక్కొక్కరికి ?1,000 చొప్పున జమ చేశారు.

# నకిలీ బాంబు బెదిరింపు ఇమెయిల్

**టీ మీడియా, ఫిబ్రవరి 12,హైదరాబాద్:**




రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో అధికారులు క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించి బాంబు బెదిరింపు ఇమెయిల్ ఒక బూటకమని పేర్కొన్నారు. వివరాల్లోకి వెళ్లితే.. బుధవారం రాత్రి హైదరాబాద్ విమానాశ్రయ టెర్మినల్స్‌లో పేలుడు సంభవించనున్నట్లు ఆర్జీఐ విమానాశ్రయ కస్టమర్ సపోర్ట్ విభాగానికి తెలియని ఇమెయిల్ వచ్చింది.ఆ ఇమెయిల్ లో బహ్రెయిన్ నుంచి వచ్చే గల్ఫ్ ఎయిర్ 274 విమానం ల్యాండ్ అయ్యే సమయానికి ఎయిర్ పోర్టులో బాంబు పేలుతున్నట్లు ఆర్జీఐఏకి సందేశం వచ్చింది. ఈమెయిల్ వచ్చే సమయానికే విమానం ల్యాండ్ అయిందని, ఎయిర్ పోర్టు అధికారులు వెంటనే అప్రమతమై క్షుణంగా తనిఖీలు నిర్వహించి అనుమానాస్పదంగా ఏమీ కనిపించలేదని, బాంబు బెదిరింపు నకిలీదని పోలీసులు గురువారం తేల్చి చెప్పారు. ఈ బూటకపు బాంబు ఇమెయిల్ పై కేసు నమోదు చేసి ఈ సమాచారాన్ని అందించిన నింధితుల కోసం పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.



## సూర్యాపేటలో క్యాంపు రాజకీయాలు

**టీ మీడియా, ఫిబ్రవరి 12,హైదరాబాద్:** సూర్యాపేటలో క్యాంపు రాజకీయాలు మొదలయ్యాయి. హైదరాబాద్ శివార్లలో బీఆర్ఎస్ అభ్యర్థులు క్యాంపు పెట్టారు. సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి అభ్యర్థులను తరలించారు. సూర్యాపేటలో అధిపత్యం నిలిపుకునేందుకు మాజీ మంత్రి క్యాంపు రాజకీయం చేస్తున్నారుమున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ సూర్యాపేటపై పట్టుకు ప్రయత్నం చేస్తోంది. ఉమ్మడి ఆదిలాబాద్ లోనూ క్యాంప్ పాలిటిక్స్ జరుగుతున్నాయి. అభ్యర్థులను కాపాడుకునేందుకు బీజేపీ, బీఆర్ఎస్ నేతలు ఎత్తులు వేస్తున్నారు. మంచిర్యాల నుంచి తడోబా క్యాంపుకు 26 మంది బీజేపీ అభ్యర్థులను తరలించారు. 36 మంది బీజేపీ అభ్యర్థులను ఆదిలాబాద్ నుంచి అయోధ్యకు తరలించారు. ఖానాపూర్ బీఆర్ఎస్ అభ్యర్థులను గతరాత్రే రహస్య ప్రాంతనికి తరలించారు. ఈ నెల 16 వరకు క్యాంపులోనే అభ్యర్థులు ఉండనున్నారు.